సాక్షి
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు
ఆదివారం । 9 । ఏప్రిల్ । 2023



వైఎస్సార్ ఆసరా మూడో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమం శనివారం కావలిలో జరిగింది. మంత్రి కాకాణి, రాజ్యసభ సభ్యుడు బీద, ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి లబ్ధిదారులకు ఆసరా నమూనా చెక్కును అందజేశారు. -8లో



బంగారం ధరలు

24 క్యారెట్లు (10 గ్రాములు)	రూ.62,310
22 క్యారెట్ల ఆర్నమెంట్ (1 గ్రా)	రూ.5,566
3 శాతం జీఎస్టీతో	రూ.5,732
నవర (8 గ్రా)	రూ.45,856

వాతావరణం

గరిష్టం/కనిష్టం
34.9 /26.6

శనివారం వాతావరణంలో 56 శాతం తేమ ఉంది. ఆదివారం వాతావరణంలో ఎలాంటి మార్పులు లేవు. అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని అధికారులు తెలిపారు.





న్యూస్‌రీల్

నగరపాలక సంస్థ కమిషనర్‌గా వికాస్‌మర్మత్

- ప్రస్తుత కమిషనర్ హరిత తిరుపతికి బదిలీ



వికాస్‌మర్మత్

నెల్లూరు(బారకాసు): నెల్లూరు నగరపాలక సంస్థ నూతన కమిషనర్‌గా వికాస్‌మర్మత్‌ను నియమిస్తూ ప్రభుత్వం శుక్రవారం అర్ధరాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటివరకు కమిషనర్‌గా విధులు నిర్వర్తిస్తున్న హరితను తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్‌గా నియమించింది. ఈమె 2022 ఆగస్టు 8న కార్పొరేషన్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు. అప్పటి నుంచి 243 రోజులపాటు సమర్థవంతంగా, చిత్తశుద్ధితో బాధ్యతలు నిర్వర్తించారు. ఈమె స్థానంలో నియమితులైన వికాస్‌మర్మత్ డైరెక్టరేట్ ఆఫ్ విలేజ్ అండ్ వార్డ్ సెక్రటేరియట్‌లకు అడిషనల్ డైరెక్టర్‌గా సమర్థవంతంగా పనిచేశారు. ఈయన గతంలో వైఎస్సార్ జిల్లాలో అసిస్టెంట్ కలెక్టర్‌గా, టెక్కలి సబ్‌కలెక్టర్‌గా పనిచేశారు. వికాస్‌మర్మత్ మరో రెండు మూడు రోజుల్లో నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టనున్నట్లు సమాచారం.

98.92 శాతం మందికి పింఛన్ల పంపిణీ

నెల్లూరు(పొగతోట): వైఎస్సార్ పింఛన్ కానుక పంపిణీ ప్రక్రియ పూర్తయింది. శనివారం జిల్లా వ్యాప్తంగా 98.92 శాతం మంది లబ్ధిదారులకు పింఛన్ కానుక నగదు అందజేశారు. 3,07,447 మంది లబ్ధిదారులకు పింఛన్ అందించాల్సిఉండగా 3,04,129 మందికి పంపిణీ చేశారు. సెలవు రోజులను సైతం లెక్కచేయకుండా వలంటీర్లు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్ నగదు అందజేశారు.

రికార్డులు పక్కాగా నిర్వహించాలి

- ఆర్జేడీ సుబ్బారావు



పాఠశాలను తనిఖీ చేస్తున్న ఆర్జేడీ సుబ్బారావు

పొదలకూరు: పాఠశాలల్లో రికార్డులను పక్కాగా నిర్వహించాలని గుంటూరు ఆర్జేడీ సుబ్బారావు సూచించారు. పొదలకూరు పంచాయతీ లింగంపల్లి ఎస్సీ–2 ప్రాథమిక పాఠశాలను ఆర్జేడీ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులతో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయులు పిల్లల వర్క్‌బుక్స్‌ను పరిశీలించాలని సూచించారు. ఎస్ఏ–2 ప్రిపరేషన్ తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు.

పరీక్ష కేంద్రాల పరిశీలన

పదో తరగతి పరీక్షల స్టేట్ అబ్జర్వర్‌గా విచ్చేసిన ఆర్జేడీ స్థానిక డీఎన్నార్ జెడ్పీ బాల, బాలికల హైస్కూళ్లలోని పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. మధ్యాహ్నం టెన్త్ ఓపెన్ స్కూల్ పరీక్షలను పరిశీలించారు. ఆయన వెంట సర్వశిక్ష ఏఎంఓ సుధీర్‌బాబు ఉన్నారు.

మైపాడు రోడ్డు విస్తరణ

మైపాడు – నెల్లూరు రోడ్డు



మైపాడు – నెల్లూరు రోడ్డు ప్రయాణికులు, సందర్శకుల రాకపోకలతో నిత్యం రద్దీగా ఉంటుంది. రెండు లేన్ల రోడ్డుగా ఉన్న ఈ రహదారిలో వాహనాలు ఎక్కువ సంఖ్యలో రాకపోకలు సాగిస్తుండడంతో ప్రయాణ సమయం పెరగడం, ప్రమాదాలు జరగడం, ట్రాఫిక్ సమస్యలు వంటి ఇబ్బందులు చోటుచేసుకుంటున్నాయి. ఈ రహదారిని విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసింది. తద్వారా ఈ రహదారికి మహర్దశ పట్టనుంది. ఈ రోడ్డు విస్తరణ పనులు పూర్తయితే ఈ మార్గంలో ప్రయాణించేవారికి ఎంతో సౌకర్యవంతం కానుంది.

రూ.48 కోట్ల సీఆర్ఐఎఫ్ నిధులతో రహదారి ఆధునికీకరణ
- రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను ఆమోదించిన కేంద్రం
- రోడ్డు విస్తరణ పూర్తయితే రాకపోకలకు అనుకూలం

ఇందుకూరుపేట: రాష్ట్రంలోనే మైపాడు సాగరతీరం పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతోంది. జిల్లావాసులతోపాటు ఇతర ప్రాంతాల సందర్శకులు అధిక సంఖ్యలో మైపాడు బీచ్‌కు చేరుకొని సేదతీరి వెళుతుంటారు. వారాంతంలో, సెలవు దినాలు, వేసవి సెలవుల్లో ఆ ప్రాంతం రద్దీగా ఉంటుంది. బీచ్‌లో సందడిగా గడిపేందుకు ఇంటిల్లిపాది వచ్చి వెళ్తుంటారు. అలాగే మైపాడు సమీపాన ఉన్న ప్రముఖ క్షేత్రం గంగపట్నం శ్రీచాముండేశ్వరీదేవి అమ్మవారి ఆలయానికి శుక్ర, ఆది వారాల్లో భారీ సంఖ్యలో భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకుంటారు. ఈ ప్రాంతాలకు వెళ్లాలంటే మైపాడు–నెల్లూరు రోడ్డులో ప్రయాణించాల్సి ఉంటుంది. విద్య, ఉద్యోగాలు, వ్యాపారాల కోసం ఇందుకూరుపేట మండలవాసులు ఈ మార్గంలో నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. రొయ్యలు, చేపలు, కూరగాయల సాగు ఈ మండలంలో అధికంగా ఉండడంతో రైతులు వచ్చిన పంటను విక్రయించేందుకు, మేతలు కొనుగోలు చేసేందుకు నెల్లూరుకు వచ్చి వెళ్తుంటారు. సముద్రంలో వేట సాగించే మత్స్యకారులు సైతం దొరికిన మత్స్యసంపదను మార్కెట్‌కు ఈ మార్గంలోనే తరలించాల్సి ఉంది. అలాగే స్థానిక ఆరో మైలు వద్ద ఉన్న రొయ్యల ప్రోసెసింగ్ ప్లాంట్లలో పనిచేసేందుకు అటు నెల్లూరు వైపు నుంచి, ఇటు మైపాడు వైపు నుంచి వందలాది మంది శ్రామికులు వాహనాల్లో వచ్చిపోతుంటారు. దీంతో రాత్రి, పగలు తేడా లేకుండా నిత్యం మైపాడు – నెల్లూరు రోడ్డు వందలాది వాహనాల రాకపోకలతో రద్దీగా ఉంటుంది. కాగా రెండు లేన్ల రోడ్డుగా ఉన్న ఈ రహదారిలో వాహనాలు ఎక్కువ సంఖ్యలో రాకపోకలు సాగిస్తుండడంతో ప్రయాణ సమయం పెరగడం, ప్రమాదాలు జరగడం, ట్రాఫిక్ సమస్యలు ఏర్పడడం వంటివి చోటుచేసుకుంటున్నాయి.



మైపాడు బీచ్

రహదారి నిర్మాణానికి శ్రీకారం

మైపాడు – నెల్లూరు రోడ్డు ప్రాధాన్యత, సమస్యలను స్వయంగా తెలుసుకొన్న నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి కొంతకాలంగా నాలుగు లేన్ల రోడ్డు విస్తరణకు ముమ్మర ప్రయత్నాలు సాగించారు. రోడ్డు విస్తరణ అవసరాలను ప్రభుత్వం ముందుంచి ఒత్తిడి తీసుకొచ్చారు. అనుకొన్న విధంగా సుమారు 10 మీటర్ల వెడల్పు రహదారికి అనుమతులు తీసుకురావడంలో సఫలీకృతమయ్యారు. నెల్లూరు నుంచి మైపాడు బీచ్ వరకు 19.7 కిలోమీటర్ల మేర రూ.48 కోట్ల సీఆర్ఐఎఫ్(సెంటర్ ఫర్ రీసెర్చ్ ఇంటర్నేషనల్ ఫైనాన్స్) నిధులతో రహదారి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసింది. ఈ రహదారి విస్తరణ జరిగితే పర్యాటకంగా, రవాణాపరంగా మరింత అభివృద్ధి జరగనుంది. ఈ సందర్భంగా అనుమతులు మంజూరు చేసిన ప్రభుత్వానికి, రోడ్డు నిర్మాణం కోసం కృషి చేసిన ఎంపీ, ఎమ్మెల్యేలకు ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు



మైపాడు రోడ్డు అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో పాటు ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు. రాష్ట్రంలో ఐదు రహదారుల అభివృద్ధికి నిధులు కేటాయిస్తే, అందులో మైపాడ్ రోడ్డు ఒకటిగా ఉండడం విశేషం. ఈ రహదారి అభివృద్ధి జరిగితే పర్యాటకంగా, రవాణాపరంగా మరింత అభివృద్ధి జరుగుతుంది.

– నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి , ఎమ్మెల్యే, కోవూరు

నేతలకు ధన్యవాదాలు



మైపాడు – నెల్లూరు రోడ్డు విస్తరణ నేతల కృషి ఫలితం. అమ్మవారి ఆలయం, బీచ్ ఉండడంతో వాహనాల రాకపోకలు అధికంగా ఉంటాయి. ఈ రోడ్డును విస్తరించాలని ఎంపీ, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లాం. దీంతో వారు ప్రత్యేక దృష్టి సారించి సుమారు 10 మీటర్ల రోడ్డు నిర్మించేలా అనుమతులు తీసుకొచ్చారు. ఎంపీ ఆదాలకు, ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు.

– దువ్వూరు కల్యాణ్‌కుమార్‌రెడ్డి, మైపాడు



ఆ క్రేజే వేరబ్బా..

- వందే భారత్‌కు నెల్లూరీయుల ఘన స్వాగతం
- నేటి నుంచి రెగ్యులర్‌గా రాకపోకలు

నెల్లూరు(సెంట్రల్): భారత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నడుపుతున్న వందేభారత్ రైలు క్రేజ్ వేరని చెప్పనక్కర్లేదు. ఈ రైలును ప్రారంభించిన సందర్భంగా పలుచోట్ల పెద్ద ఎత్తున ప్రజలు స్వాగతం కూడా పలికారు. సికింద్రాబాద్ నుంచి తిరుపతికి వెళ్లే వందే భారత్ రైలును శనివారం సికింద్రాబాద్‌లో ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించారు. కాగా ఈ రైలు రాత్రి 8 గంటలకు నెల్లూరుకు చేరుకుంది. నెల్లూరు ప్రధాన రైల్వేస్టేషన్‌లో ఈ రైలు దాదాపుగా 5 నిమిషాలపాటు నిలిచింది. ఈ సందర్భంగా నెల్లూరీయులు వందే భారత్‌కు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. వందేమాతరం అంటూ వందే భారత్ రైలును ఆహ్వానించారు. చిన్నారులు, విద్యార్థులు ఈ రైలులో ప్రయాణించారు. వందేభారత్ రైలు ముందు సెల్ఫీలు తీసుకునేందుకు ప్రజలు ఉత్సాహం చూపారు. కాగా రైల్వేస్టేషన్‌లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆదివారం తిరుపతి నుంచి సికింద్రాబాద్‌కు వందేభారత్ రైలు ప్రయాణికులకు అందుబాటులో ఉంటుంది.



వందేభారత్‌కు ఘన స్వాగతం పలుకుతూ..

నమ్ముకుంటే నట్టేటే!

తన రాజకీయ అవసరాలకు నేతలను వినియోగించుకుని చివరికి మొండిచేయి చూపడం ప్రతిపక్షనేత చంద్రబాబు నైజం. అయినా నేతలు చంద్రబాబును నమ్మి పార్టీ కోసం అహర్నిశలు పనిచేస్తున్నా ఆయన మాత్రం నేతల ఆశలపై నీళ్లుచల్లుతున్నారు. ప్రతి ఎన్నికల్లో టికెట్ ఇవ్వకుండా భంగపాటుకు గురిచేస్తున్నారు. తాజాగా నెల్లూరులో జరిగిన టీడీపీ సమావేశంలో బాబు తీరుతో ఆత్మకూరు నియోజకవర్గ నేతల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.

- ఆత్మకూరులో కొమ్మి నుంచి బొమ్మిరెడ్డి వరకు భంగపాటే
- ఆనం కోసం మరో దఫా త్యాగానికి సిద్ధం కావాలని నేతలకు సంకేతాలు
- చంద్రబాబు తీరుతో జిల్లా టీడీపీ నేతల్లో గుబులు

సాక్షి ప్రతినిధి, నెల్లూరు: వెన్నుపోటు రాజకీయాలకు కేరాఫ్ టీడీపీ అధినేత చంద్రబాబు. ఆ పార్టీ కోసం దశాబ్దాలుగా పనిచేసిన వారు సైతం చివరికి కరివేపాకుగా మారుతున్నారనే విషయం తాజాగా ఆత్మకూరు నియోజకవర్గంలో ఆ పార్టీ నేతల పరిస్థితిని చూస్తే అర్థమవుతోంది. చంద్రబాబు తన రాజకీయ అవసరాల కోసం ఆత్మకూరు నియోజకవర్గంలోని కొమ్మి లక్ష్మయ్యనాయుడు నుంచి బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి వరకు అందరినీ ఉపయోగించుకున్నారు. గతంలో బొల్లినేని కృష్ణయ్య కోసం కొమ్మి లక్ష్మయ్యనాయుడుకు రిక్తహస్తం చూపారు. మరో దఫా ఎన్నికల్లో అదే బొల్లినేని కోసం కన్నబాబుకు మొండిచేయి తప్పలేదు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఆనం రామనారాయణరెడ్డి కోసం బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, కొమ్మి లక్ష్మయ్యనాయుడు, గూటూరు కన్నబాబు, బొల్లినేని కృష్ణయ్యలకు టికెట్ ఇవ్వరనే సంకేతాలు ఉండడంతో ఆ పార్టీ నేతల్లో ఆందోళన మొదలైంది.

చంద్రబాబును నమ్మి..

తన పలుకుబడితో గెలవగలిగే సత్తా ఉన్న నేతలను చంద్రబాబు ఎప్పుడూ ఎదగనివ్వలేదనేది చరిత్ర. ఆత్మకూరు నియోజకవర్గంలో బలమైన నేతగా ఎదిగిన వారిలో కొమ్మి లక్ష్మయ్యనాయుడు ఒకరు.



టీడీపీ అభ్యర్థిగా ఒక దఫా గెలిచిన కొమ్మికి ఆ తర్వాత ఎన్నికల్లో టికెట్ ఇవ్వకుండా మిత్రపక్షమంటూ బీజేపీకి ఇచ్చారు. ఆ ఎన్నికల్లో కొమ్మి ఇండిపెండెంట్‌గా పోటీచేసి విజయం సాధించడం గమనార్హం. ఇంత పలుకుబడి ఉన్న నేతకు గడిచిన రెండు దఫాల ఎన్నికల్లో టికెట్ నీకే అంటూ చివరకు మొండిచేయి చూపాడు. ఈ నియోజకవర్గంలో మరో బలమైన నేత బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి. 2019 ఎన్నికలకు ముందు బొమ్మిరెడ్డికి ఆత్మకూరు టికెట్ ఇస్తామని.. చివరకు బొల్లినేని కృష్ణయ్యకు టికెట్ ఇచ్చాడు. ఆపై నాలుగేళ్లుగా ఆత్మకూరుకు ఇన్‌చార్జిగా నియమించే సాహసం కూడా చేయలేదు. బొమ్మిరెడ్డి మాత్రం ఆత్మకూరు కాకున్నా వెంకటగిరి అయినా ఇవ్వాలని పలుమార్లు బాబు వద్ద విన్నవించుకున్నా ససేమిరా అన్నారని సమాచారం. తనకు ఏదీ ఇవ్వనని చెప్పడంతో వైఎస్సార్‌సీపీని వీడి తప్పు చేశానని బొమ్మిరెడ్డి తన సన్నిహితుల వద్ద ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. కేవలం ఆనం కోసం తమను ఉపయోగించుకుని వదిలివేయడంపై ఆయన మనస్తాపం చెంది చంద్రబాబు సభకు కూడా హాజరుకాలేదు. అలాగే దాదాపు రెండు దశాబ్దాలుగా టీడీపీలో టికెట్ కోసం ప్రయత్నిస్తున్న సీనియర్ నేత కన్నబాబుకు కూడా ప్రతి దఫా వెన్నుపోటు తప్పడం లేదు.

కొమ్మికి అవమానం

టీడీపీ అధినేత చంద్రబాబు శుక్రవారం నెల్లూరులో నిర్వహించిన సమావేశానికి వచ్చిన కొమ్మికి చేదు అనుభవం ఎదురైంది. ఆయనకు, ఆయన అనుచరగణానికి నో ఎంట్రీ చెప్పడంతో అవమాన భారంతో వెనుదిరిగారు. ఇక బొమ్మిరెడ్డికి ఆహ్వానం ఉన్నా వెళ్లలేదు. వెళ్లి భంగపడడం ఎందుకని మౌనంగా ఉండిపోయారు. కన్నబాబు హాజరైనా రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ తీసుకునే నిర్ణయాలకు నేతలు కట్టుబడి త్యాగాలకు సిద్ధంగా ఉండాలని చెప్పడం, ఆనం రామనారాయణరెడ్డి ఎంట్రీ ఉంటుందని చెప్పడంతో పరోక్షంగా సీనియర్లకు మరోసారి భంగపాటు తప్పదని సంకేతాలు ఇచ్చినట్లయింది. మరి బొల్లినేని కృష్ణయ్య వస్తే ఆనంకు కూడా వెన్నుపోటు తప్పదా అనే అనుమానాలు లేకపోలేదు.

ఆశావహులకు మొండిచేయి

రానున్న సార్వత్రిక ఎన్నికల నాటికి నెల్లూరు సిటీ నియోజకవర్గం నుంచి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డికి, నెల్లూరు రూరల్‌లో కోటంరెడ్డి బ్రదర్స్ రాకతో అజీజ్‌కు మొండిచేయి తప్పదని విశ్లేషకులు చెబుతున్నారు. కోవూరులో ఇప్పటికే పలు దఫాలుగా చివరి దశలో టికెట్ చేజారిన నేతల్లో పెళ్లకూరు శ్రీనివాసులురెడ్డి ఒకరు. ఇక్కడ టికెట్ ఆశిస్తున్న ఆ పార్టీ సీనియర్ చేజర్ల వెంకటేశ్వరరెడ్డితోపాటు మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పరిస్థితి కూడా అంతే. కావలిలో టీడీపీని నమ్ముకుని ఎన్నికల బరిలో దిగిన కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డికి ఆ పార్టీ నేతలే వ్యతిరేకం కావడంతో ఆయన కొంతకాలంగా పార్టీకి దూరంగా ఉంటున్నారు. ఇదే నియోజకవర్గానికి చెందిన బీద రవిచంద్ర, ప్రస్తుతం పార్టీ ఇన్‌చార్జిగా ఉన్న మాలేపాటి సుబ్బానాయుడు రానున్న ఎన్నికల్లో టికెట్ ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. ఉదయగిరిలో మాజీ ఎమ్మెల్యేలు బొల్లినేని వెంకటరామారావు, కంభం విజయరామిరెడ్డి టికెట్‌పై ఆశలు పెట్టుకున్నారు. అయితే మేకపాటి చంద్రశేఖరరెడ్డికి అవకాశం ఇస్తే వారికి భంగపాటు తప్పదు. కందుకూరులో ఇంటూరు బ్రదర్స్ వర్గపోరుతో పార్టీ పరువు బజారుకు ఎక్కుతోంది. వరుస ఓటములు చెందిన నేతలకు ఈ దఫా టికెట్ ఇవ్వడం కుదరదని లోకేశ్ కుండబద్దలు కొట్టినట్టు చెప్పడంతో రాబోయే ఎన్నికల్లో సర్వేపల్లిలో సోమిరెడ్డి పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

జిల్లా ఎస్పీగా కె.తిరుమలేశ్వరరెడ్డి

- విజయారావు ఏపీఎస్పీ 3వ బెటాలియన్ కమాండెంట్‌గా బదిలీ
- తిరుమలేశ్వరరెడ్డి నెల్లూరు జిల్లాకు సుపరిచితులే
- ఎస్పీగా పదోన్నతి పొందిన తరువాత నెల్లూరులో మొదటి పోస్టింగ్



నూతన ఎస్పీ కె.తిరుమలేశ్వరరెడ్డి



బదిలీపై వెళ్లిన ఎస్పీ విజయారావు

నెల్లూరు సిటీ: జిల్లా ఎస్పీగా కె.తిరుమలేశ్వరరెడ్డిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఐపీఎస్‌ల బదిలీలు జరిగాయి. ప్రస్తుతం ఎస్పీగా ఉన్న సీహెచ్ విజయారావును ఏపీఎస్పీ 3వ బెటాలియన్ కమాండెంట్‌గా బదిలీ చేశారు. నూతనంగా నియమితులైన కె.తిరుమలేశ్వరరెడ్డి వైఎస్సార్ జిల్లాకు చెందిన వ్యక్తి. పుల్లంపేట మండలంలోని కొమ్మనవారిపల్లి ఆయన స్వస్థలం. తండ్రి మనోహర్‌రెడ్డి – తల్లి సుజాతలకు బిందు, తిరుమలేశ్వరరెడ్డి సంతానం. జిల్లాలోని సీతారామపురం మండలానికి చెందిన శిరీషను 2010లో వివాహం చేసుకున్నారు. ఒకటో తరగతి నుంచి 5వ తరగతి వరకు పుల్లంపేటలో, 6 నుంచి 10వ తరగతి వరకు కడపలో, తిరుపతిలోని రాయలసీమ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ అభ్యసించారు. శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో వెటర్నరీ సైన్స్ పూర్తి చేసి 2006లో వెటర్నరీ డాక్టర్‌గా ఉద్యోగం చేశారు. విధులు నిర్వహిస్తూనే గ్రూప్స్ రాసి డీఎస్పీగా పోలీసుశాఖలో చేరారు.

2015–2017 వరకు నెల్లూరు రూరల్ డీఎస్పీగా..

2010 బ్యాచ్ డీఎస్పీ. తొలుత ఆయన అప్పటి ప్రకాశం, ప్రస్తుత నెల్లూరు జిల్లాలోని కందుకూరులో ప్రొబేషనరీ డీఎస్పీగా, 2011 నుంచి 2013 వరకు కర్నూలు జిల్లా డోన్ డీఎస్పీగా విధులు నిర్వహించారు. అనంతరం నంద్యాల ఓఎస్డీగా పనిచేస్తూ 2015 జనవరి 22న నెల్లూరు రూరల్ డీఎస్పీగా బాధ్యతలు చేపట్టారు. 2017 జూలై 7వ తేదీ వరకు నెల్లూరులో పనిచేశారు. అనంతరం ఏసీబీ సెంట్రల్ యూనిట్‌లో డీఎస్పీగా పనిచేశారు. ఏఎస్పీగా పదోన్నతి పొంది తిరుపతి ఏసీబీ ఏఎస్పీగా, కర్నూలు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారిగా పనిచేశారు. ఐపీఎస్‌గా పదోన్నతి పొందిన తరువాత ఎస్పీగా నియమితులయ్యారు. నెల్లూరు రూరల్‌లో డీఎస్పీగా పనిచేస్తున్న సమయంలో ఎన్నో క్లిష్టతరమైన కేసులను ఛేదించి నాటి రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకున్నారు. విధినిర్వహణలో నిక్కచ్చిగా వ్యవహరించడంతోపాటు శాంతిభద్రతల పరిరక్షణ, అసాంఘిక శక్తులను ఆట కట్టించడంలో తనదైన ముద్ర వేశారు.

21 నెలలు పనిచేసిన ఎస్పీ విజయారావు

జిల్లా ఎస్పీగా సీహెచ్ విజయారావు 2021 జూలై 11వ తేదీన బాధ్యతలు స్వీకరించారు. జిల్లా పోలీసుశాఖలో అనేక సంస్కరణలను తీసుకొచ్చారు. నేరాల నియంత్రణలో భాగంగా చాయ్‌విత్ బీట్స్ అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రమాదాల నివారణలో భాగంగా 'వాష్ అండ్ గో' కార్యక్రమం, స్పందన ఫిర్యాదుదారులకు భోజన ఏర్పాట్లు చేశారు. దేశవ్యాప్తంగా సంచలనం రేకెత్తించిన విదేశీ వనితపై లైంగికదాడి కేసును గంటల వ్యవధిలోనే ఛేదించి నిందితులకు శిక్షలు పడేలా చేశారు. మిస్టరీగా మారిన అనేక కేసులను త్వరితగతిన ఛేదించారు. పోలీసు సిబ్బంది సంక్షేమానికి తనవంతు కృషి చేశారు. 21 నెలలపాటు జిల్లా ఎస్పీగా పనిచేసి అందరి మన్ననలు అందుకున్నారు. నూతన ఎస్పీ తిరువలేశ్వరరెడ్డి మరో రెండు, మూడు రోజుల్లో జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించనున్నారు.



అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

SPSR నెల్లూరు జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 086123 09299 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష. రెండూ విధిస్తారు. అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ఠ అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

- ★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
- ★ ఇసుక బ్లాక్ మార్కెటింగ్, ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ ఆన్ లైన్‌లో, ఆఫ్ లైన్ తో పాటు గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఇసుక బుకింగ్ మరియు డోర్ డెలివరీ సదుపాయం..
- ★ www.andhrasand.com ద్వారా ఇసుక ఆన్‌లైన్ లో బుక్ చేసుకునే సదుపాయం కల్పించిన JPVL సంస్థ..
- ★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర	నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
కోవూరు	రూ. 550/-	ఆత్మకూరు	రూ. 585/-
నెల్లూరు సిటీ	రూ. 550/-	ఉదయగిరి	రూ. 775/-
నెల్లూరు రూరల్	రూ. 625/-	కావలి	రూ. 760/-
సర్వేపల్లి	రూ. 825/-	కందుకూరు	రూ. 970/-

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500

వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 97000 09944

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

మహిళా సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం

- జిల్లాలోని స్వయం సహాయక సంఘాలకు రూ.826 కోట్లు
- ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు రాయితీలు
- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి



సీఎం వైఎస్ జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ఎంపీ బీద మస్తాన్‌రావు, ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి: రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందని, రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాలకు అండగా నిలిచేందుకు వైఎస్సార్ ఆసరా కింద మూడు విడతలుగా రాష్ట్ర ప్రభుత్వం రూ.19,200 కోట్లు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసినట్లు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. జిల్లాలో మూడు విడతలుగా 34,440 గ్రూపులకు రూ.826 కోట్లు ఆసరా పథకం ద్వారా అందజేసినట్లు తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో వైఎస్సార్ ఆసరా మూడో విడత సంబరాలను శనివారం అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డితో కలిసి మంత్రి కాకాణి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మహిళలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించి అభినందించారు. వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా అక్కచెల్లెమ్మలకు అండగా నిలిచిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం కావలి మండలంలోని 1,148 పొదుపు సంఘాల్లోని 10,529 మంది మహిళలకు ఆసరా మూడో విడత కు సంబంధించిన రూ.8.67 కోట్ల నమూనా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్ని అడ్డంకులు వచ్చినా, కరోనా వంటి విపత్కర పరిస్థితులను కూడా లెక్కచేయకుండా ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పథకాలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకంలో మహిళలను భాగస్వాములను చేసి వారికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని తెలిపారు. ప్రభుత్వ ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకుని మహిళలు ఆర్థిక పరిపుష్టి సాధించాలన్నారు. మహిళల స్వయం ఉపాధి కోసం రాయితీ రుణాలతోపాటు శిక్షణ కార్యక్రమాలు కూడా విరివిగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మహిళలు ఫుడ్‌ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపనకు ముందుకొస్తే ప్రభుత్వం రాయితీపై తక్కువ వడ్డీకే సహకార బ్యాంకుల ద్వారా రుణాలు అందిస్తోందని తెలిపారు. రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని తెలిపారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాజకీయంగా కూడా అన్ని వర్గాలకు ప్రాధాన్యమిస్తున్నారన్నారు. ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలోనే ప్రగతి సాధ్యమని, ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలే కాకుండా అదనంగా ఎన్నో పథకాలు అమలు చేసి పేదలకు అండగా నిలిచారని తెలిపారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డే ఈ రాష్ట్రానికి సీఎంగా ఉండాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వీకే శీనానాయక్, వివిధ శాఖల అధికారులు, స్థానిక సంస్థల ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చిట్టీల పేరుతో మోసం

- రూ.40లక్షలతో ఉడాయించిన కిరాణా వ్యాపారి



ఆందోళన చేపడుతున్న బాధితులు

సీతారామపురం: మండలంలోని అయ్యవారిపల్లెకు చెందిన ఓ కిరాణా వ్యాపారి చిట్టీల పేరుతో భారీ మోసానికి పాల్పడ్డాడు. సుమారు రూ.40 లక్షల మేర నగదు దండుకుని ఉడాయించాడు. బాధితుల వివరాల మేరకు..అయ్యవారిపల్లెకు చెందిన కిరాణా వ్యాపారి టీ వెంకటేశ్వర్లు గత కొన్ని సంవత్సరాలుగా చిట్టీలు నిర్వహిస్తున్నాడు. అయ్యవారిపల్లె, దేవిశెట్టిపల్లె, నాంచారంపల్లెకు చెందిన సుమారు 30 మంది నుంచి చిట్టీలతో పాటు వడ్డీకి రూ.40 లక్షల మేర దండుకున్నాడు. గత కొద్దిరోజులుగా చిట్టీలు వేసిన వారు, వడ్డీకి ఇచ్చిన వారు నగదు ఇవ్వాలని కోరుతున్నా, తనకు ఆస్తులు ఉన్నాయని, విక్రయించి ఇస్తానని చెబుతూ తిప్పుకుంటున్నాడు. ఈ నేపథ్యంలో కిరాణా వ్యాపారి ఇంటికి పదిహేను రోజులుగా తాళం వేసి ఉండడం.. ఫోన్‌లో కూడా అందుబాటులోకి రాకపోవడంతో బాధితులు మోసపోయామని గ్రహించారు. శనివారం కిరాణా దుకాణం ఎదుట ఆందోళన చేపట్టారు. న్యాయం చేయాలని పోలీసులను ఆశ్రయించారు.

కామాక్షితాయి సేవలో జిల్లా పోక్సో కోర్టు జడ్జి



కామాక్షితాయిని దర్శించుకున్న జడ్జి ఆర్ సుమ

బుచ్చిరెడ్డిపాళెం: జొన్నవాడలో కొలువై ఉన్న మల్లికార్జునస్వామి సమేత కామాక్షి తాయిని జిల్లా పోక్సో కోర్టు జడ్జి ఆర్ సుమ శనివారం దర్శించుకున్నారు. క్షేత్రంలోని గణపతిస్వామి, సుబ్రహ్మణ్యస్వామి, మల్లికార్జున స్వామి, కామాక్షితాయి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జడ్జిని ఆలయ మర్యాదలతో అర్చకులు సత్కరించారు. జడ్జి వెంట ఆలయ చైర్మన్ పుట్టా సుబ్రహ్మణ్యంనాయుడు, ఈఓ వెంకటసుబ్బయ్య ఉన్నారు.



మనుబోలు తహసీల్దార్‌గా లక్ష్మీనారాయణ

నెల్లూరు (అర్బన్): బోగోలు మండల తహసీల్దార్ ఏ లక్ష్మీనారాయణను మనుబోలు మండల తహసీల్దార్‌గా నియమిస్తూ ఇన్‌చార్జి కలెక్టర్ ఆర్ కూర్మనాథ్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. మనుబోలు తహసీల్దార్ సుధీర్‌కుమార్‌ను అడ్మినిస్ట్రేటివ్ గ్రౌండ్ కింద రిలీవ్ చేశారు.

వృద్ధులకు ఉచిత కంటి సంరక్షణ ప్యాకేజీ



మాట్లాడుతున్న డాక్టర్ హరిప్రసాద్‌రెడ్డి

నెల్లూరు (అర్బన్): ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నారాయణ స్పెషాలిటీ ఆస్పత్రిలో సీనియర్ సిటిజన్స్‌కు ఉచిత కంటి సంరక్షణ ప్యాకేజీని చేపట్టామని ఆ ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ హరిప్రసాద్‌రెడ్డి తెలిపారు. నగరంలోని నారాయణ ఆస్పత్రిలో కంటి వైద్యులతో కలిసి శనివారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. కంటి పరీక్షల ప్యాకేజీ కింద విజన్ అండ్ రిఫ్రాక్షన్, కంటి ఒత్తిడి, శుక్లాలు, ప్రత్యేక డయాబెటిక్ రెటినోపతి, గ్లకోమా, బీపీ, బ్లడ్ షుగర్, తదితర పరీక్షలతో పాటు కంటి డాక్టర్ల కన్సల్టేషన్‌ను సైతం ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. ఈ అవకాశం మే నెల 6వ తేదీ వరకు అందుబాటులో ఉంటుందన్నారు. 60 ఏళ్లు పైబడిన వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 73311 70063 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు. ఈ సమావేశంలో నారాయణ ఆస్పత్రి కంటి వైద్య విభాగాధిపతి ఉదయ్‌కుమార్, కంటి వైద్యులు కుమార్ అమృత్, రమ్య దీప్తి, మాధురి, తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్ లైవ్:	రూ.98
లేయర్ లైవ్	రూ.75
బ్రాయిలర్ చికెన్:	రూ.180
స్కిన్‌లెస్ చికెన్:	రూ.200
లేయర్ చికెన్:	రూ.128

పొదలకూరు నిమ్మధరలు (కిలో)

పెద్దవి	: రూ.67
సన్నవి	: రూ.55
పండ్లు	: రూ.30



హెచ్చరిక నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయుట ఏమనగా ఈ క్రింది షెడ్యూలు ఆస్తిని నా కక్షిదారులయిన **పంబిల్లపల్లి హేమమహేశ్వరరెడ్డి** అను అతను దాని హక్కుదారులయిన **బొల్లినేని స్వరూపారాణి** W/o **బొల్లినేని రామారావు** గారి వద్ద కొనుగోలు చేయుటకు నిర్ణయించుకుని **తేది. 16.08.2022**న అడ్వాన్సు కల్గి అగ్రిమెంటు పొందియున్నారు. కాని ఆ తరువాత పై తెలిపిన **బొల్లినేని స్వరూపారాణి** W/o **బొల్లినేని రామారావు** అను వారలు మిగతా అమౌంటు తీసుకొని నా కక్షిదారునకు రిజిష్టరు చేయుటకు ముందుకు రానందున, నా కక్షిదారుడు **బొల్లినేని రామారావు, బొల్లినేని స్వరూపారాణి** వారిపై చట్ట ప్రకారము చర్యలు తీసుకొనియున్నారు. కావున ఈ క్రింది షెడ్యూలు ఆస్తిని ఎవరయినా కొనుగోలు చేసిన మరియు ఏ విధమైన లావాదేవీలు జరిపిన అవి చెల్లనివి అని నా కక్షిదారుడు తీసుకొను చర్యలకు బాధ్యులగుదురని తెలియజేయడమైనది.

షెడ్యూలు

నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్, నెల్లూరు బిట్ -2, **పట్టా నెంబరు -231, సర్వే నెంబరు 1119/1** లో **ఎ.1.23 సెంట్లు, పట్టా నెంబరు 313** లోని **సర్వే నెంబరు 1133** లోని **ఎ.0.34 సెంట్లు** వెరసి **ఎ.1.57 సెంట్లలో** విక్రయ భూమి **ఎ.0.53 1/2 సెంట్లు** మరియు 2. పై ప్రదేశములోని **సర్వే నెంబరు 1119/2** లో లేఅవుట్ చేయబడిన శ్రీ బాలాజీ గ్రీన్ సిటీ అను ప్రాంతములోని **ప్లాటు నెంబరు 21 లోని 27 అంకణముల 36 స్క్వేర్ ఫీట్లు ప్లాటు** మరియు **ప్లాటు నెంబరు 22లోని 27 అంకణముల 16 స్క్వేర్ ఫీట్లు స్థలము** మరియు **ప్లాటు నెంబరు 23లోని 10 అంకణముల 70 స్క్వేర్ ఫీట్లు**. ఇందుకు హద్దులు లేఅవుట్ ప్లానులో చూపబడినది.

రామిరెడ్డి రోజారెడ్డి B.L.,
అడ్వకేట్, నెల్లూరు. సెల్ : 94408 47450

Canara Bank — ప్రాంతీయ కార్యాలయం, నెల్లూరు జిల్లా. ఫోన్: 9440905330 — బంగారు ఆభరణముల వేలం ప్రకటన

[illegible] 17-04-2023 [illegible]

క్ర.సం.	ఖాతా నెంబరు	ఖాతాదారుని పేరు మరియు చిరునామా	స్థూల బరువు
	గూడూరు బ్రాంచ్ (13476). ఫోన్: 9440905262		
1	180065554712	[illegible]	8.5 గ్రా॥
	సౌత్‌మోపూరు బ్రాంచ్ (13479). ఫోన్: 9440905303		
2	3479880001596	[illegible]	38.2 గ్రా॥
	అనంతసాగరం బ్రాంచ్ (13487). ఫోన్: 9440905244		
3	180060552860	[illegible]	14 గ్రా॥
	డి.సి. పల్లి బ్రాంచ్ (13492). ఫోన్: 9440905257		
4	180035496872	[illegible]	16.6 గ్రా॥
5	180057473237	[illegible]	19 గ్రా॥
	జలదంకి బ్రాంచ్ (13496). ఫోన్: 9440905268		
6	180005462052	[illegible]	38 గ్రా॥
	కావలి ముసునూరు బ్రాంచ్ (13497). ఫోన్: 9440905275		
7	3501838002755	[illegible]	28.1 గ్రా॥
	వింజమూరు బ్రాంచ్ (13509). ఫోన్: 9493548217		
8	180065490052	[illegible]	32.1 గ్రా॥
9	180097798571	[illegible]	24.3 గ్రా॥
	బిట్రగుంట బ్రాంచ్ (13551). ఫోన్: 8333894061		
10	3551838001162	[illegible]	26.3 గ్రా॥
11	3551838000675	[illegible]	18.3 గ్రా॥
	రేబాల బ్రాంచ్ (13553). ఫోన్: 9440905467		
12	180025245646	[illegible]	28 గ్రా॥

[illegible] 17-04-2023 [illegible]

తేది:09-04-2023, ప్రదేశం: నెల్లూరు — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

సండే క్లాసిఫైడ్స్ సాక్షి

డాక్యుమెంట్ పోయినది
SK.ఛాన్‌భాషా. D.No.21-2-20. [illegible], నెల్లూరు అను నేను [illegible] S.No.9/6, 9/2, 8/6, 10/1, 10/2 [illegible] ప్లాట్ నెం:906 కొనుగోలు చేసి నెల్లూరు SRO లో డాక్యుమెంట్ నెం: 11825/2003 గా రిజిష్టరు చేసుకొన్న [illegible] నా అడ్రస్ / ఫోన్‌కు తెలుపగలరు.
SK.ఛాన్‌భాషా : 93471 02030

EDUCATION

■ఒకే సం॥లో 10th, ఇంటర్, డిగ్రీ, BA, B.Com, B.Sc(Ag),BCA,BBA,BBM,MBA,MCA,B.Tech, M.Tech, డిప్లొమా, MA, M.Com, M.Sc, హిందీ:BA,MA,HPT,B.Ed,M.Ed.9000885831 [NA-21902]

DIRECT FINAL YEAR

■Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT, B.Tech, Diploma, MA, M.Com, M.Sc, MBA,MCA Regular/lateral entry.9381287629 [T-4151]

REAL ESTATE

■మీ ప్రాపర్టీస్, ఇల్లు, స్థలాలు కొనాలన్నా, అమ్మాలన్నా, బ్యాంకు లోన్స్ కావాలన్నా సంప్రదించండి. సెల్: 80966 95449, 91602 00300. [NA-2821]

■మైపాడు రోడ్డు 3వ మైలులో తూర్పు ఫేసింగ్ 10½ అం॥ల ఇల్లు అమ్మబడును. మాగుంట లేఅవుట్ డీమార్ట్ దగ్గర పడమర ఫేసింగ్ 25 అం॥ల ప్లాటు అమ్మబడును. 99088 79397. [NA-21946]

■స్పాట్ క్యాష్‌తో కనుపర్తిపాడులోని శ్రీగిరి, రాజ్యలక్ష్మీ, వెంకటరమణ, వసుధ, RK, విజయలక్ష్మీ, కావేరి, సిరి లేఅవుట్లలోని ప్లాట్లు కొనబడును, అమ్మబడును. 98494 89529. [NA-10515]

■నెల్లూరు ఇరుగాళమ్మగుడి, రవీంద్రనగర్, నేతాజీ నగర్‌లలో SHOP SITES అమ్మబడును. పడారుపల్లి,బుజబుజనెల్లూరు,కాకుటూరు,ధనలక్ష్మీపురం ఏరియాలలో ప్లాట్స్ అమ్మాలన్నా, కొన్నాలన్నా. సంప్ర: MNR LANDS, నెల్లూరు. 83098 85522. [NA-5106]

■MVR రియల్‌ఎస్టేట్ వారి క్లియర్ టైటిల్. రామాయపట్నం పోర్టు, విమానాశ్రయం, ఇండస్ట్రీ హబ్, NRIలు ఎక్కువగా ఇన్వెస్ట్ చేస్తున్న ప్రాంతంలో NH-16హైవే వీరేపల్లి మోడల్ స్కూల్కి ఎదురుగా తక్కువలో ఇండ్లు & కమర్షియల్ ప్లాట్స్ కలవు.9885184207, 9849000978 [G-6335]

COMMERCIAL BUILDING FOR SALE

■కమర్షియల్ బిల్డింగ్ ఫర్‌సేల్: నెల్లూరు మెయిన్‌రోడ్ కాపు వీధి జైహింద్ స్వీట్‌షాప్ ప్రక్కన 3వ బిల్డింగ్ 3అంతస్తుల షోరూమ్ బిల్డింగ్ అమ్మబడును. బాడుగ సుమారు 75 వేలు నుంచి 90 వేల వరకు వస్తుంది. ధర: 2 కోట్ల 20 లక్షలు ఫైనల్. 99486 49818 [G-6660]

FLAT FOR SALE

■ Newly Constructed 2BHK Flats for sale in Iskon city Nellore, Ready to move Owner 8142961601. [WB-61114]

■నెల్లూరు, వేదాయపాళెం, తిక్కవరపు లేఅవుట్ Near LLF స్కూల్ Sai Sloka అపార్ట్‌మెంట్ నందు 3 బెడ్‌రూమ్ (1500 Sqft) కలిగిన ప్రీమియం ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. వివరాలకు సంప్రదించండి. 99050 50557. [NA-21935]

■నెల్లూరు సింహపురి (మెడికవర్) హాస్పిటల్ వెనుక కావేరి టవర్స్‌లో ఫ్లాట్ నెం.502 అమ్మబడును. సంప్ర : 63039 18409. [NA-5485]

■పొదలకూరు రోడ్డులోని పద్మావతి సెంటర్ నందు నేతాజీనగర్ 1వ వీధిలో వెంకయ్య స్వామి E హోమ్స్‌లో G2 1 BHK ఫ్లాట్ అమ్మబడును. సెల్: 99895 98729. [N-1231253]

■ నెల్లూరు సిటీ అపోలో ఆసుపత్రికి దగ్గర, హరనాదపురం నందు 3BHK అల్ట్రా ప్రీమియం ఫ్లాట్స్ (మొత్తం 5ఫ్లోర్లు, ఒక్కొక్క ఫ్లోర్‌కి ఒక్క ఫ్లాట్ మాత్రమే) అమ్మకమునకు కలవు. పృథ్వి డెవలపర్స్. 9959243663 [G-590]

■ వేదాయపాళెం రైల్వే స్టేషన్ తూర్పువైపు మార్బుల్ ఫ్లోర్, లిఫ్ట్ వసతితో 1వ అంతస్తులో 2BHK(1016 Sft) ఫ్లాట్ మరియు 3వ అంతస్తులో ఖాళీ స్థలం (1016 Sft) అమ్మకానికి కలవు. ✆ 94444 43590 [G-565]

HOUSE FOR SALE

■నెల్లూరు, మైపాడు రోడ్ ద్వారకానగర్ మెయిన్ రోడ్డు 2వ ఇల్లు, 16.66 అం॥ స్థలంలో 14.5 అం॥ కట్టుబడి గల 2 బెడ్ రూమ్ తూర్పు ఫేస్ ఇల్లు అమ్మకం. 95737 56108, 92999 96633. [NA-2445]

■నెల్లూరు లక్ష్మీపురం శెట్టిగుంట రోడ్డులో నార్త్ ఫేసింగ్ కలిగిన 8అం॥స్థలంలో 24 అం॥ కట్టుబడి గల ఇల్లు, మైపాడు రోడ్డు 3వ, 4వ మైలులో 1, 2 బెడ్‌రూమ్స్‌ఇల్లులు అమ్మబడును. 99088 79397. [NA-21882]

■నెల్లూరు దర్గామిట్ట రాజరాజేశ్వరి గుడి ఎదురు వీధిలో 1st right street నందు 40 అంకణముల పడమర ఫేస్ పాత ఇల్లు (D.no. 25-2-802) స్థలం రేటుకే క్లియర్ టైటిల్‌తో అమ్మబడును. 94405 83423, 82971 28457. [NA-1513]

LAND FOR SALE

■తడ తిరుపతి రోడ్‌లో శ్రీ కాళహస్తి దగ్గర రోడ్ పక్కన 20.4 ఎకరాలు అమ్మబడును. ఎకరా: 35 లక్షలు. వివరాలకు సంప్ర : 98400 37133. [NA-21921]

■మాగాణి పొలము 2 పంటలు పండేది 12 ఎకరాలు అమ్మబడును. కాళాయపాళెం గ్రామము, చేజర్ల మండలము, నెల్లూరు జిల్లా. సెల్: 94907 69805, 96401 42908. [N-1231325]

PLOT FOR SALE

■కోవూరులో కమర్షియల్ హైవే బిట్ 72.5 అంకణములు అమ్మబడును. అంకణం 1 లక్ష 85వేలు మాత్రమే. డిటిపి లేఅవుట్. కొనదలచిన వారు ఈ నెంబర్‌కు కాల్: 94407 11011. [NA-21938]

■మాగుంట లేఅవుట్ లెక్చలర్ కాలని ప్రక్కన 12అం॥ ప్లాట్ అమ్మబడును. 12అడుగుల రోడ్డు ఫేస్ కలదు. 1 అంకణం రేటు: 4.20 లక్షలు. సంప్రదించండి: 88863 58177. [N-1226127]

■అం॥ 50 వేల నుండి 3 లక్షల వరకు నెల్లూరు పరిధిలో కాకుపల్లి, మూలాపేట, 4వ, 6వ మైలు, నరుకూరురోడ్, కాకుపల్లి మెయిన్. బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. సంప్ర: 90147 85919. [NA-10516]

■నెల్లూరు ఇస్కాన్ సిటీ దగ్గర, కావేరి అవెన్యూలో 53×53 అ॥ కొలతలు గల 40 అంకణముల (తూర్పు ఫేస్) ప్లాట్ (స్థలం) అమ్మబడును. సంప్రదించండి : 76878 77999. [NA-2449]

■నెల్లూరు టౌన్‌కి అతి దగ్గరగా తక్కువ ధరకే నుడా అప్రూవల్ కలిగిన ప్లాట్స్ కలవు. రెడీ టు కన్‌స్ట్రక్షన్. స్పాట్ రిజిష్ట్రేషన్, బ్యాంకు లోన్ సౌకర్యం కలదు. 99633 20167, 76619 63007. [NA-21926]

■కొత్తూరు పద్మావతి లేఅవుట్‌లో ప్లాట్ నెం. 1369, MKలేఅవుట్‌లో ప్లాట్ నెం.19, కాకుపల్లి సింధు తపోవనంలో 2, 3, 4, గుండ్లపాళెం రోడ్డులో 9, 21, ఇతాక స్కూల్ ఎదురు ప్లాట్ నెం.210 ప్లాట్లు అమ్మబడును. 98664 10052. [N-1227225]

■BVనగర్ సంఘమిత్ర స్కూల్ దగ్గర 26 అం॥ ప్లాటు మరియు నెల్లూరు పరమేశ్వరినగర్‌లో 36 అం॥ల ఖాళీ స్థలం మరియు బుచ్చి దగ్గర బాంబే రోడ్డు భవిష్యనిధి లేఅవుట్ నదు 36 అం॥ ప్లాటు అమ్మబడును. 99088 79397. [NA-21883]

SHOP FOR SALE

■నెల్లూరు ఆచారి వీధిలో డోర్ నెం. 18/6/34 షాపు అమ్మకమునకు కలదు. వివరాలకు సంప్రదించండి. సెల్: 89777 89111, 88851 97250. [N-1226244]

TO-LET

■ Office Space for Rent: Near Gandhi bomma, Opp: Saibaba Mandiram, 2000 Sft. Furnished Office space / 2nd floor. Cont: Dr. T.Y.Krishna. 83094 58661. [NA-5489]

■ హరనాథపురం 5వ వీధి పీపుల్స్ పార్క్, రత్నం మెడికల్ అకాడమీ దగ్గర 3 BHK ఫ్లాట్ (2nd ఫ్లోర్) తూర్పుఫేసింగ్ అద్దెకు ఇవ్వ బడును. సంప్ర: 90102 48599. [NA-21947]

■ గోడౌన్ రెంట్‌కి : పెద్ద పడుగుపాడు GNT రోడ్ అనుకుని 7500Sft, (50x150) కమర్షియల్ గోడౌన్ బాడుగకు ఇవ్వబడును. సంప్ర: 70133 32153, 97015 15664. [NA-10512]

■నెల్లూరు సప్తగిరి కాలనీలో నందు గ్రౌండ్ ఫ్లోర్ 3 BHK, 1st ఫ్లోర్‌లో 3 BHK గల ఇండిపెండెంట్ హ్యూహౌస్ మొత్తంగా/విడివిడిగా కానీ ఫ్యామిలీ/ఆఫీసులకు అద్దెకు కలదు. సెల్: 94407 74241. [NA-21910]

■నెల్లూరు కాపువీధిలో దేవిరెడ్డి వారి వీధిలో కొత్త ఇల్లు గ్రౌండ్ ఫ్లోర్ మార్బుల్స్ కూడిన సింగిల్ బెడ్ రూం అటాచ్డ్ బాత్‌రూం కలదు. వివరాలకు సంప్ర: 94404 02997. [NA-21888]

■డా॥ఎస్.శ్రీనివాసులు రెడ్డి, ఇందిరామనార్ అపార్ట్‌మెంట్, 3వ ఫ్లోర్, 3BHK ఫ్లాట్ (2400 Sqft) టెక్కె మిట్ట, ఇండేన్ గ్యాస్ లేన్, OPP: కస్తూరి దేవి విద్యాలయం, నెల్లూరు. డాక్టర్స్ మరియు ఎంప్లాయిస్‌కు మాత్రమే అద్దెకు ఇవ్వబడును. సెల్: 90304 21848, 93910 24035 [L-795071]

SERVICES

■All Accessories (DT & LT) Printers Spares, Toner, Ribbon Cartridges, Biometrics & Services. Sri Sai Srinivasa Computers. Cont: 95155 45849. [NA-5125]

■బబ్లీస్ బ్యూటీపార్లర్ Opp. సండేమార్కెట్ పొగతోట, నూతన విధానాలతో స్పెషల్ ట్రీట్‌మెంట్ కలదు. బ్రైడల్ మేకప్, హెయిర్ స్టైల్ మా ప్రత్యేకత. సంప్రదించండి.: 2347011. [NA-5112]

■Vision Screens, Decors & Services. కబోర్డ్స్, మెయిన్ డోర్స్, కాట్స్ మరియు అన్ని రకముల ఉడ్ వర్క్ చేయబడును. వివరాలకు సంప్ర: 91609 42843. [NA-21877]

■శ్రీ పాద జ్యోతిష్యాలయం: ఉద్యోగం, వ్యాపారం, వివాహం, సంతానం, ఆర్థిక సమస్యలకు పరిష్కారం, పెళ్లి ముహూర్తములు పెట్టబడును. సెల్: 90597 88345. [N-1226150]

BUSINESS OFFER

■అద్భుతమైన ఆదాయ అవకాశం. అనుభవం మరియు ఉన్నత విద్య అవసరం లేదు. మీ సమయాన్ని కేటాయిస్తూ నిజాయితీగా కష్టపడి పనిచేసేవారు కావలెను. ✆ 9032707715. [T-190260]

Plots for Sale
నరుకూరు సెంటర్‌కు దగ్గరలో
అంకణం 60 వేలకే
ముత్తుకూరు రోడ్డు, కాకుపల్లిలో మరియు గొలగముడి రోడ్డు, Ithaka స్కూల్ దగ్గరలో
అంకణం 80 వేలకే
✆ 6281411178, 9121452347

■A Personal Call for Franchisee and Business Partners & we Welcome Investors and Brand Developers Cont: 8143514395 [H-797451]

GOLD FINANCE

■బ్యాంకులలో వివిధ తాకట్టు సంస్థలలో ఉన్నవి బంగారు వేలం సమయాన్నికి విడిపించు మార్కెట్ ధర ప్రకారం స్పాట్ క్యాష్ ఇవ్వబడును. సంప్రదించండి: 62813 46878, 98851 82772. [N-1226149]

OLD AGE HOME

■శ్రీ సాయి వృద్ధాశ్రమం, వృద్ధులకు, బెడ్ పేషంట్లకు పక్షవాతం, మానసిక వికలాంగులకు ఎటువంటి వారికైనా డాక్టర్లచే పూర్తి సేవలు చేయబడును. 77803 60479, 86862 04499. [NA-21887]

RHEUMATOLOGY

■డా.పి.దామోదరం,MD,DM(NIMS)రుమటాలజిస్ట్-కీళ్ళవాతం నిపుణులు,శుభోదయ రుమటాలజి సెంటర్,Opp. SBH Bank, జయనగర్, తిరుపతి,9391344644, 9704582045. [T-1104]

TOURS & TRAVELS

■కర్ణాటక యాత్ర: 20.5.23 తేది 8 రోజులు. టికెట్ 12499. కేరళ, తమిళనాడు యాత్ర 2.6.23 తేది. 6 రోజులు. టికెట్ 9499 (ac బస్సు, రూం, భోజనం). కె.వాసు, నెల్లూరు. 94913 40504. [NA-21937]

WANTED

■Free Training and Placement For BCA, MCA, B.Tech Freshers. Salary :20K to 40K. Contact : 89193 72972. [N-1231320]

■Wanted Female Telecallers for Banking Process. Nellore. Fixed Salary. Only married womens. Contact : 91770 83088. [N-1216487]

■Wanted Female Home Tutor (Near RajaRajeswari Temple in Nellore) Who is prepared for Competetive Exams. Contact: 94407 05407. [NA-21936]

■Wanted Computers Faculty, English Faculty & Digital Marketing Faculty for reputed Institute at Haranadhapuram, Nellore. Cont: 99636 47799, 75698 75608 [NA-2825]

■Wanted Teachers for KG; Classes-1 - 7 - Eng, Sc, SS, Maths, Computers & PET. English Fluency, Salary negotiable. Sadhana School, Nellore. 81430 00001. [NA-10518]

■Wanted Vacancies (MNC) Company Only office work for 20 Numbers. Interview Dates:08/04/2023, 09/04/2023, 10/04/2023. Contact : 80081 17679, 89780 33150. [NA-3805]

■Wanted Trainers & Lab Assistants for MS-Office, Photoshop, C-Language, AutoCAD and Spoken English. Contact: 99893 09198. [NA-010]

■ Wanted Marketing Executives For Realestate Ltd Company Work In Hyderabad only 5 hours with accommodation. 12000/- Salary. Contact 7675869451 [HA-92803]

■Wanted Production Technicians for Electronic weighing machines co. Inter/ ITI/ Diploma. Interviews on 8th & 10th April's. Elpro Intruments, 16/2/400, Srinivasa Agraharam, Nellore. 99123 08095. [N-1226143]

■Wanted : Medical Representatives. Qualification: Any degree. Experience: 0 to 2 years. Location : Naidupet, Kavali, Gudur and district surrounding Area's. Contact 83282 90072. [NA-21916]

■Wanted Employee for Export Co., Goginenipuram, Gudur, Tirupati Dt. Accountant: B.Com with (Tally 2 years exp) Supervisor: Any Degree, Night Shift also. Good Salary. Contact: 83099 10866, 97048 69923. [NA-10520]

■Wanted Lady Candidate with Computer Knowledge (Video Editing, Audio Editing Preferable) Qlf: BCA/MCA/B.Tech/M.Tech (or) Any Degree. Contact: Dr. S.Andal Bhaskar, Lakshmi Fertility Centre, Pogathota, Nellore. 99088 54316, 0861-2328914. [NA-2451]

■GMR Real Estates కంపెనీ నందు పని చేయటకు కంప్యూటర్ నాలెడ్జ్ కలిగిన లేడి అకౌంటెంట్ కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. సెల్: 90109 24999, 97052 06999. [N-1231326]

■ప్రముఖ యూనివర్సిటీ ఆఫీసు నందు పని చేయుటకు లేడి టెలికాలర్స్ కావలెను. అర్హత : డిగ్రీ. అడ్రస్ : RTC దగ్గర, నెల్లూరు. సెల్: 99666 92199, 91773 72990. [N-1231265]

■నెల్లూరు అమెజాన్ నందు వర్క్ చేయుటకు యువకులు కావలెను. డెలివరి బాయ్స్ జీతం: 16వేలు, నైట్ డ్యూటీ బాయ్స్ జీతం: 10వేలు. సెల్: 90140 85499, 93912 40756. [NA-21928]

■ ఇంటి దగ్గర ఉండి మా కంపెనీ బల్బులు ఫిట్ చేసి ఇవ్వడం ద్వారా నెలకి 15,000-20,000 వరకు జీతం మరిన్ని వివరాలకై. 9063132743 [G-785711]

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. జీతం: 15000+ ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-785720]

■ వృద్ధులను, బెడ్ పేషెంట్లను వారి ఇంటివద్దే ఉంటూ వారి అన్నిపనులను చూసుకొనుటకు ఆయాలు, కేర్ టేకర్స్, నర్సులు M/F కావలెను. జీతం :15-25K, VJA ✆ 94942 25282, 72070 72559 [B-018]

■ప్రముఖ యూనివర్సిటి ఆఫీసు నందు నెల్లూరులో పని చేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. జీతం : 12K to 15K + Incentives. సంప్ర : 90100 96000, 90300 50505. [N-785428]

■లోటస్ హాస్పిటల్‌లో పని చేయుటకు అనుభవం గల నర్సింగ్ స్టాఫ్. GNM, B.Sc నర్సింగ్, OT ఆపరేషన్ థియేటర్ స్టాఫ్, Pharmacy with PCI సర్టిఫికేట్, రిసెప్షనిస్ట్ కావలెను. 91212 82909. [N-1231315]

■నెల్లూరు టౌన్‌లో ఇన్నోవా కారు నడుపుటకు అనుభవం కలిగిన డ్రైవర్ కావలెను. వివరాలకు సంప్రదించండి. సెల్: 70753 32799, 76720 00200. [N-1231368]

■విజయ ల్యాండ్రి & డ్రై క్లీనింగ్ సర్వీసెస్ నందు వాషింగ్ మిషన్ దగ్గర పని చేయుటకు యువతీ యువకులు కావలెను. వివరాలకు సంప్రదించండి. సెల్ : 90322 21239. [NA-015]

■నవతా టెక్స్‌టైల్స్, పాత రాధా థియేటర్ వీధి, నెల్లూరు నందు పని చేయుటకు న్యూ హెల్పర్స్ (జీ:10,000).అనుభవం గల హెల్పర్స్ కావలెను. 25 సం॥లోపు బాయ్స్ (లోకల్). 93981 82002. [NA-017]

■రాజ్ రిఫ్రిజిరేషన్స్, బోసుబొమ్మ దగ్గర సుబేదారుపేట, నెల్లూరు నందు పని చేయుటకు కంప్యూటర్ అప్లికేషన్స్ తెలిసిన షోరూమ్ సేల్స్‌మెన్స్ కావలెను. సెల్: 98666 72833. [NA-020]

■వంట,ఇంటిపనులు మరియు యజమానురాలిని చూసుకొనుటకుఫిమేల్‌పర్సన్ కావలెను. యజమానురాలి ఇంట్లోస్థిరంగాఉండవలెను.జీతం: 8వేలు. (భోజనము + వసతి కలదు). 91006 05551 [N-785430]

■సేల్స్ గర్ల్స్, బిల్లింగ్ సెక్షన్‌కు హెల్పర్స్ లేడీస్ రెడీమేడ్స్ షాపు నందు పని చేసేందుకు కావలెను. వివరాలకు సంప్రదించండి. సెల్: 95788 91510. [NA-21931]

■సేల్స్ గర్ల్స్, సేల్స్‌మెన్స్, బిల్లింగ్ సెక్షన్ లేడీస్, హెల్పర్స్ రెడీమేడ్ షాప్ నందు కావలెను.డే అండ్ నైట్ వాచ్‌మెన్స్ కావలెను. సంప్ర: 94454 54786, 93986 44232. [NA-21933]

■కిడ్స్ రెడీమేడ్స్ మరియు శారీ సెక్షన్ నందు పని చేయుటకు అనుభవం ఉన్న సేల్స్‌గర్ల్స్, సేల్స్‌మెన్స్, హెల్పర్స్ కావలెను. వివరాలకు సంప్రదించండి. సెల్: 97040 23331. [NA-21934]

■హిమక్రీమ్ ఐస్‌క్రీమ్ షాపులో పని చేయుటకు స్త్రీ, పురుషులు కావలెను. జీతం: 5500(7గం॥), 8000(10గం.),9000(12గం.),11000(14గం.). ఆటో చార్జీ, భోజనం ఫ్రీ. సెల్: 78010 34111. [NA-21943]

■అకౌంట్ సెక్షన్‌కు అనుభవం ఉన్న (MS Office, Excel) తెలిసిన లేడీస్ కావలెను. వివరాలకు సంప్రదించండి. సెల్: 94454 54786. 93986 44232. [NA-21879]

■దయాబెటిక్ & హవాయి చెప్పుల్స్ తయారు చేయుటకు టెక్నీషియన్ కావలెను. ఆన్‌లైన్ సర్వీసెస్, అన్ని రకముల ఇన్సూరెన్స్ చేయుటకు ఎగ్జిక్యూటివ్స్ కావలెను. 99856 43543. [NA-5123]

■వంటమనిషి కావలెను : నెల్లూరు టౌన్, ట్రంకు రోడ్,గాంధీబొమ్మదగ్గర ఇంటిలో వంటచేయుటకు 30-50 సం॥లోపు ఆడమనిషి వైశ్యులు, బ్రాహ్మణులు మాత్రమే కావలెను. 98496 56679. [NA-5487]

■నెల్లూరులోని ప్రముఖ రియల్‌ఎస్టేట్ సంస్థలో పని చేయుటకు మార్కెటింగ్ అసోసియేట్స్ కావలెను. నో క్వాలిఫికేషన్, మంచి కమీషన్. లేడీ టెలికాలర్స్,సైట్‌ఇన్‌చార్జ్‌లు కావలెను. 77020 23359. [NA-10517]

■మా హాస్పిటల్ నందు పని చేయుటకు 5 సం॥లు అనుభవం గల సీనియర్ సిస్టర్ కావలెను. అర్హత : ANM/ BSC/ Pharmasist. మాదాల హాస్పిటల్, పొగతోట, నెల్లూరు. 73860 37003. [NA-11264]

■నెల్లూరు, హరనాథపురం మెయిన్‌రోడ్‌లో AMRపెట్రోల్ బంకు నందు డే & నైట్ షిఫ్ట్‌లో పని చేయుటకు యువతి / యువకులు కావలెను. సంప్ర: 89852 64143, 94947 97343. [NA-5479]

■ఫెయిత్ డా॥ రమణి BPT, MIAP, 10th చదివిన అమ్మాయిలు, ఫిజియో అసిస్టెంట్లుగా, ఆయా కావలెను. మధురా స్వీట్స్ ఎదురు వీధి, బృందావనం 2వ వీధి, నెల్లూరు. 92464 65433. [NA-21930]

■ప్రముఖ ప్రవీణ్ అసోసియేట్స్ నందు పని చేయుటకు లేడీ టెలికాలర్స్ మరియు లేడీ సిస్టమ్ ఆపరేటర్ కావలెను. వివరాలకు సంప్రదించండి. సెల్: 79970 03725. [NA-21918]

■ప్రముఖ పెస్ట్ కంట్రోల్ కంపెనీలో పని చేయుటకు పెస్ట్ టెక్నీషియన్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, టెలికాలర్స్ కావలెను. శాలరీ : 9500 - 18000 + అలవెన్స్. సెల్: 72087 70077, 80748 77939. [NA-1515]

■మా సంస్థ నందు పని చేయుటకు Marketing Executive (Bike). Slry:12+. Anchors, Lady Back ground Voice, Telecallers (F) 10+, Q: Degree. 80966 95449, 91602 00300. [NA-2820]

■కార్ డ్రైవింగ్‌లో అనుభవమున్న వారు డ్రైవర్ కం డెలివరీ బాయ్‌గా కావలెను. (8గం॥ డ్యూటీ: 15వేలు జీతం). Qlf: 10th - డిగ్రీ, Age : 30 to 40, Cont: Mega Mart. Cell : 72076 85169. [NA-5484]

■మ్యాన్ పవర్ & సెక్యూరిటీ ఫీల్డ్‌లో అనుభవమున్న ఫీల్డ్ ఆఫీసర్స్ కావలెను. Contact : Mega Group Man Power & Security. Cell : 70326 10569, 70931 25169. [NA-5483]

■అనుభవమున్న లేడీ కంప్యూటర్ ఆపరేటర్ కమ్ అకౌంటెంట్ కావలెను. (10 AM - 8PM, 18 వేలు జీతం) Qlf : Degree - PG, Age : 21-35. Mega Mart, B.V. Nagar. 72075 96519. [NA-5486]

■ గుంటూరు దగ్గర గల ఆఫీసులో ఉండి పనిచేయుటకు టైపింగ్, డ్రైవింగ్ తెలిసిన జూనియర్ లాయర్స్ మరియు డ్రైవర్స్ కావలెను. సంప్రదించండి. ✆ 9666114383/7207007725 [G-779538]

■ నెల్లూరులో షోరూం నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్ కావలెను,Quali: డిగ్రీ మరియు సర్వీస్ టెక్నీషియన్ Quali: డిప్లొమా, ITI, సంప్ర: 99890 33307. [T-927]

■శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఒంగోలు, చీరాల, అద్దంకి మార్కాపురం,దర్శి, గిద్దలూరు, కందుకూరులో పనిచేయుటకు రికవరి ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Y.30లోపు Q:ఇంటర్/డిగ్రీ,టూవీలర్‌తప్పనిసరి.9885629535 [OA-811]

■ ప్రముఖ MNC కంపెనీ నందు JOB అవకాశం కలదు. అర్హత: 10thPG, ఆకర్షణీయమైన జీతం, ఆసక్తి కల్గిన నిరుద్యోగులు, Rtd ఎంప్లాయిస్, డాక్టర్స్, హౌస్‌వైఫ్స్, చిట్‌ఫండ్‌ఏజెంట్స్ సంప్ర॥ 9391517380 [K-1219803]

■ నెల్లూరులోని ప్రముఖ డెంటల్ హాస్పిటల్ నందు పనిచేయుటకు EHS నందు అనుభవం కలిగిన డేటా ఆపరేటర్ కావలెను. @ 9966833887. [G-3]

■ VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోవడానికి స్త్రీలు/ పురుషులు అర్జెంటుగా కావలెను. ఆయా, వార్డ్ బాయ్స్, నర్సులు, వంటవారు, RMP, Dr., Q: 5th - డిగ్రీ. 10-30 వేలు జీతం, భోజనం ఫ్రీ, Hyd. Ph: 7995984445 [H-16]

■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీవసతి + భోజనం. జీతం: 16k - 18k ఏజెంట్ కమీషన్ 6K. ఫోన్: 9640258899 [HA-1164]

■మా సంస్థలో పని చేయుటకు సేల్స్‌మెన్స్ - 2, కలెక్షన్ బాయ్స్ -2, కన్సూమర్ ఉత్పత్తులలో 2 సం॥ అనుభవం కలిగిన వారు కావలెను. సంప్ర: B.Ed కాలేజి ఎదురుగా సంతపేట. C.H.నగేష్: 90146 49554. [N-1226148]

■నెల్లూరు నగరంలో ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ నందు పని చేయుటకు అనుభవజ్ఞులైన సైట్ సూపర్‌వైజర్స్ - 5 మంది, అకౌంటెంట్స్ - 5 మంది కావలెను. అభ్యర్థులు పూర్తి బయోడేటా, ఆధార్ కార్డు మరియు పాన్‌కార్డు జెరాక్స్ కాపీలతో సంప్రదించండి. సెల్: 94942 88807. [NA-21944]

■1. నెల్లూరు సిటీలో ప్రముఖ సంస్థ నందు పని చేయుటకు 40 సం॥ లోపు (జంట్స్) స్టాఫ్ కావలెను. 2. స్టాఫ్ అసిస్టెంట్స్ 10 మంది, 3. మార్కెటింగ్ స్టాఫ్ 10 మంది, 4. ఆడిటర్ ఆఫీసు నందు పని చేసే అకౌంటెంట్స్ 5 మంది కావలెను. సంప్ర: 94942 88807. [NA-21945]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిం దిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి రోజు క్లాసిఫైడ్స్ సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే తీసుకొనబడును.
ఆ పైన పంపిన ప్రకటనలు ప్రచురించబడవు.

సాక్షి క్లాసిఫైడ్స్‌కు సంప్రదించండి
నాలుగు లైన్లకు ₹ 320/-.
అదనపు లైనుకు ₹80/-
కలర్ ప్రకటనకు 25% అదనం
నెల్లూరు
90 1000 66 11